వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 10 సెప్టెంబర్ 2022

మూతపడిన టమోటా మండీలు

కురబలకోట, సెప్టెంబర్ 9 ప్రభాతార్త :

దిగుబడులు లేక, గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో అంగళ్ళులోని టమోటా మండీలు మూతపడ్డాయి. సంవత్సరానికి పదినెలలు పాటు టమోటా మండీలు నిర్వహించేవారు. ఈ ఏడాది పట్టుమని మూడునెలలు మాత్రమే నిర్వహించారు. ఆరంభంలో టమోటా ధరలు ఓ మాదిరిగా పలికాయి. తరువాత మే, జూన్‌నెలలో టమోటాలు క్రేట్ రూ.2,500లు వరకు ధరలుపలికాయి. దీనిని ఆసరాగా చేసుకొని రైతులు అధిక విస్తీర్ణంలో సుమారు 2500హెక్టార్లు సాగు చేశారు. ఎకరా టమోటాసాగుకు రూ.1.50నుంచి 2లక్షల వరకు వ్యయం చేశారు. దిగుబడులు ఆశించిన మేరకే వచ్చాయి. అనంతరం టమోటాలు మార్కెట్‌కు తీసుకెళ్ళగా ధరలు ఆశించిన స్థాయిలో రాలేదు. 30కిలోల క్రేట్ రూ.50ల నుంచి 170ల వరకు పలికాయి. ధరలు లేనందున, టమోటాలకు ఊజీగ, తెగుళ్ళు సోకడంతో కాయలు నాణ్యత తగ్గిపోవడంతో ధరలు అంతంతమాత్రంగానే ఉండడంతో రైతులు కాయలు కోయకుండా చెట్లల్లోనే వదిలివేశారు. నష్టాలు రావడంతో చేసేది లేక రైతులు మండీలకు తీసుకువచ్చేందుకు ఖర్చులు చేతిగుండా భరించాల్సి వచ్చేది. దీంతో బళ్ళారి, అనంతపురం, మడకశిర, హిందూపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం తదితర ప్రాంత వ్యాపారులు ఈ కాయలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో చేసేదిలేక మండీ వ్యాపారులు మూయాల్సి వచ్చింది. దీంతో వేలంపాటల్లో టమోటా మండీలను దక్కించుకొన్న నిర్వాహకులు సైతం నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది.

పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి

- స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి
- ఆర్జేడీ వెంకట కృష్ణారెడ్డి వెల్లడి

వార్త IIవ పేజీలో

అన్ని నియోజక వర్గాలలో నిర్దేశిత గడువులోగా విద్యుత్ పనులను పూర్తి చేయండి

వ్యవసాయంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి అన్నదాతలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం : ఎం.పి. మిధున్ రెడ్డి

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందచేయడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

జగనన్న కాలనీలలో త్వరితగతిన విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేయాలి : కలెక్టర్ గిరీష పి.ఎస్.

అవసరమైన చోట్ల విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తి చేయాలి : ఏపిఎస్పీడిసిఎల్ సి.ఎం.డి. సంతోష్ రావు

అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం

రాయచోటి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో అక్టోబర్ 31 నిర్దేశిత గడువులోగా ప్రతిపాదిత విద్యుత్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాజంపేట ఎంపి మిధున్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాల్లో రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఆరు నియోజకవర్గాల ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులతో అగ్రికల్చర్ సర్వీసుల రిలీజింగ్, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యం, ఓవర్ లోడ్ చేయబడిన వ్యవసాయ డైనమిక్ ట్రాన్స్‌ఫార్మర్ రేటింగ్‌ల స్థితిగతులు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ), జగనన్న కాలనీల విద్యుత్ సౌకర్యం, ఇతర పనుల స్థితి, 2022-23 ఆర్థిక సంవత్సరం సంబంధించి రెవెన్యూ డిమాండ్ అండ్ కలెక్షన్ తదితర అజెండా అంశాలపై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆధ్వర్యంలో ఏపిఎస్పిడిసిఎల్ సీఎండీ కె.సంతోష్ రావు, నియోజకవర్గ శాసనసభ్యులతో కలిసి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో వ్యవసాయ సర్వీసులు, అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, కండక్టర్లు, పోల్స్ తదితర సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు నెలకొంటున్నట్లు తెలుస్తోంది. స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విద్యుత్ సమస్యలపై వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అగ్రికల్చర్ ట్రాన్స్ఫారం కనెక్షన్లు చాలా పెండింగ్లో ఉన్నాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి అగ్రికల్చర్ సర్వీసెస్ రిలీజింగ్ 2412, పెయిడ్ పెండింగ్ సర్వీసెస్ 7906, ఎస్టిమేట్ అమౌంట్ రూ.9244.66 లక్షలు కాగా, ఎస్టిమేటెడ్ శాంక్షన్స్ లో పెయిడ్ చేయని మొత్తం సర్వీసెస్ 4822, అమౌంట్ రూ. 5918 లక్షలు, అవసరమైన మెటీరియల్స్‌లో డిటిఆర్లు 5348, పోల్స్ 15161, కండక్టర్స్ 2505.369, ఇతరములు 24.05 ఉన్నాయని అధికారులు నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. అయితే చాలామంది రైతులు డబ్బులు కట్టామని, ఇంతవరకు ట్రాన్స్ఫారం ఇవ్వలేదని రైతులు, ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతులకు సత్వరమే ట్రాన్స్ఫారం పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని, ఈ మేరకు మొత్తంగా అక్టోబర్ 31లోగా పనులు పూర్తి చేసేలా క్షేత్రస్థాయి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలనీ ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండిను ఎంపీ కోరారు. అన్ని నియోజకవర్గాలలో ట్రాన్స్ఫారములు , పోల్స్ కొంత నిల్వ ఉంచాలన్నారు. కొత్త సబ్ స్టేషన్ల ప్రతిపాదనల పంపేటప్పుడు ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

రూ.2వేల కోట్లతో రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ : ఎమ్మెల్యే

రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతన్న సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. రైతులు, ప్రజా సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్తు శ్రీకారం చుటచుట్టారని ఆ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పటిష్టం చేశారన్నారు. రూ.2వేల కోట్లతో 9 గంటల ఉచిత విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. మధ్యతరగతి కుటుంబాలు అడిషనల్ లోడ్ వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిచోట విద్యుత్ స్థంబాలు వీక్ గా ఉన్నాయని, ఇంటి మీద పోతున్న లైన్ షిఫ్ట్ చేయాలని, విద్యుత్ లైన్ చాలా వీక్ గా ఉందని తద్వారా ప్రాణాపాయం జరుగుతుందని, ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరిష్కరించాలన్నారు.

గడప గడకు ప్రభుత్వం కార్యక్రమంలో అందిన సమస్యలను సత్వరం పరిష్కరించండి : ఎమ్మెల్యే కొరముట్ల

సమావేశంలో కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గడపగడప కార్యక్రమంలో విద్యుత్ పోల్స్, విద్యుత్ లైన్ షిఫ్ట్ తదితర సమస్యలు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ పనులను కూడా వెంటనే స్టార్ట్ చేయాలన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం విద్యుత్ కనెక్షన్ త్వరగా ఇవ్వాలన్నారు. ఓరంపాడు లో ప్రతిపాదించిన ప్రతిపాదించిన 132/33కెవి సబ్ స్టేషన్ పనులు, చిట్వేల్ మండలంలో అదనంగా కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది ఖాళీలు ఎక్కువగా ఉన్నాయని వాటి భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు.

అన్నమయ్య డ్యాం ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి :జడ్పి చైర్మన్ ఆకేపాటి

సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సిద్దవటం మండలంలో లైన్మెన్ తప్పిదం వల్ల ఓ రైతు చనిపోయారని, ఆ రైతు కుటుంబానికి సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అన్నమయ్య డ్యాం తెగిపోవడం ఆ సమయంలో ముఖ్యమంత్రి పర్యటించిన సందర్భంగా 80 శాతం పనులు విద్యుత్ శాఖకు సంబంధించిన పూర్తి చేశారని, మిగిలిన 20 శాతం పనులు ఇంకా చేయాల్సి ఉందని త్వరగా పూర్తిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. వ్యవసాయం మొదలుపెట్టాలంటే ఆ రైతులకు వెంటనే విద్యుత్ సౌకర్యం (మిగతా IIవ పేజీలో)

అభివృద్ధి.. సంక్షేమానికి మారు పేరు జగనన్న

రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మాట తప్పని నాయకుడిగా, సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో దేశానికి జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డిలతో కలిసి మండలంలోని అనంతపురం గ్రామంలోని ఈడిగపల్లి, గుడ్లవారిపల్లెలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ మహిళలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు శ్రీకాంత్ రెడ్డికి గజమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. రూ.55లక్షలత నిధులతో గద్దగుండ్లరాచపల్లె నుంచి గొల్లపల్లె వరకు పూర్తి అయిన సిమెంటు రోడ్డును స్థానిక ప్రజజా ప్రతినిధులతోకలిసి ఆయన ప్రారంభించారు. ఈడిగపల్లె ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మౌలిక వసతులతో కూడిన సదుపాయాలు కల్పిస్తోందని నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. విద్యార్థులకు జగనన్న పథకాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షులు, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, గంగమ్మ ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి సభ్యులు రవిరాజు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, సింగిల్ విండో డైరెక్టర్ రెడ్డయ్య, చెల్లు గంగయ్య, ఎంపీడీవో గురుప్రసాద్, పీఆర్ ఏఈ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్, ట్రాన్స్‌కో ఏఈ కృష్ణయ్య, ఉద్యానశాఖాధికారి నాగమణి, ఏపీవో పెంచలయ్య, హౌసింగ్ ఏఈ జనార్దన్, పంచాయతీ కార్యదర్శి శివయ్య, వైసీపీ నాయకులు రెడ్డయ్య, గణపతి, చంద్రశేఖర్, ఓబులేసు, డ్రిప్ రమణ, ఉడుం శ్రీధర్, ఆనంద్, సురేష్, నారాయణ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా వ్యవస్థ పునరుద్ధరణకు, డ్రైనేజి నెట్‌వర్క్‌కు 282 కోట్లు మంజూరు

గోపవరంలో ఎపిఐఐసి వద్ద 29 కోట్లతో నీటి సరఫరాకు ఆదేశాలు

రాజంపేట అర్బన్. సెప్టెంబరు 9 ప్రభాతవార్త

సెకండ్ ముంబయిగా పిలిచే పసిడిపురి ప్రొద్దుటూరు పట్టణంలో మౌళిక సదుపాయాల కల్పనకు మహర్దశ లభించనుంది. ప్రొద్దుటూరు పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరిచేందుకు నీటి సరఫరా నెట్‌వర్క్‌ను పునర్‌వ్యవస్థీకరించి అభివృద్ధి చేయడంతో పాటు రోడ్ల పునరుద్ధరణ చేసేందుకు ప్రభుత్వం 282 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో పనులు చేపట్టేందుకు మున్సిపల్ ప్రజారోగ్యశాఖ శుక్రవారం టెండర్లను ఆహ్వానించింది. ప్రొద్దుటూరు మున్సిపాలిటిలో ప్రస్తుత నీటి సరఫరా పంపిణీ పైపులైను రీమోడలింగ్ చేసేందుకు నిర్ణయించారు. అలాగే 4 ఇఎల్ఎస్ఆర్‌లను నిర్మించనున్నారు. రోడ్లను పునరుద్ధరించనున్నారు. అందుకు 119 కోట్లతో టెండర్లను ఆహ్వానించారు. ఈ నెల 26 టెండర్లకు చివరి తేది. ఈ మేరకు అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్ఇ టెండరు నోటిఫికేషన్ ఉత్తర్వులను జారీ చేశారు. అలాగే ప్రొద్దుటూరు మున్సిపాలిటిలో వరదనీటి డ్రైనేజి నెట్‌వర్క్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అలాగే డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. ఈ రెండు పనులకు 163 కోట్లను కేటాయించారు. ఈ పనులు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లను ఆహ్వానించింది. ఈనెల 26 టెండరు దాఖలు చేసేందుకు చివరి తేదిగా నిర్ణయించారు. అదేవిధంగా బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలంలోని ఎపిఐఐసి ద్వారా ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో నీటి సరఫరా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గోపవరం సమీపంలో ఎపిఐఐసి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్న కాలనిల్లో సెంచూరియన్ ప్లేవుడ్ సంస్థ భారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇటీవలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడ పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. గోపవరం గ్రామానికి ఎక్స్‌టర్నల్ నీటి సరఫరా సౌకర్యాలు కల్పించేందుకు 29.22 కోట్ల నిధులు కేటాయించారు. ఈ మేరకు ఈ నిధులతో ఎపిఐఐసి అభివృద్ధి పనులు చేపట్టనుంది. ఈ మేరకు శుక్రవారం ఎపిఐఐసి రాష్ట్ర చీఫ్ ఇంజనీరు టెండర్లను ఆహ్వానించారు. ఈ పనులకు టెండరు దాఖలు చేసేందుకు ఈనెల 19 చివరి గడువుగా నిర్ణయించారు.

బాలుడి హత్య కేసును చేధించిన చిన్నచౌకు పోలీసులు

- విలేకరుల సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి

కడప క్రైం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

కడప నగరం ఓం శాంతినగర్‌లో బాలుడు అయాన్ ఆశిత్ కుమార్ హత్య కేసులో నిందితులైన మేనత్త ఇంద్రజ, మామ మాచునూరు అంజన్‌కుమార్‌లను శుక్రవారం చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేసినట్లు ఏఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప నగరంలో సంచలనం సృష్టించిన హత్య కేసు చేధించామన్నారు. నింది తులు తమ ప్రేమ వివాహాన్ని గతంలో అంగీకరించని అన్న శివకుమార్‌పై కక్ష పెంచుకుని ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లిన అన్న శివకుమార్, భాగ్యలక్ష్మీ దంపతుల కుమారుడు నానమ్మ వద్ద ఉన్న అయాన్ ఆశిత్‌ను వీరు మాయ మాటలతో చదివిస్తామని నమ్మబలికి బాలుడిని తమ ఇంటికి తీసుకెళ్లారు. బాలుడి తండ్రిపై ఉన్న కోపంతో రోజూ చిత్రహింసలు పెట్టేవారమని ఈ క్రమంలో బాలుడు చనిపోయాడని ఒప్పుకున్నారన్నారు. పోలీసు బృందాలు వెంటాడు తున్నట్లు గుర్తించి కడప డిప్యూటీ తహసీల్దారు ఎదుట లొంగిపోయినట్లు ఏఎస్పీ తెలిపారు. నాలుగు రోజుల వ్యవధిలోనే కేసును చేధించిన కడప డీఎస్పీ వెంకటశివారెడ్డి, ప్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబుల ఆధ్వర్యంలో చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సై రోషన్, సిబ్బందిని అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

కొత్త బసవాపురం వార్డు మెంబర్ వినూత్న నిరసన

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :

బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం నుండి బ్రహ్మంసాగర్ ప్రాజెక్టుకు వెళ్ళే మార్గంలో బసవాపురం గ్రామానికి వెళ్ళే దారి సంవత్సరాల తరబడి రోడ్డుకు నోచుకోకపోవడంతో అదే గ్రామానికి చెందిన 15వ వార్డు మెంబర్ దర్మిశెట్టి రాజేష్ అనే యువకుడు గ్రామస్తులతో కలిసి వర్షానికి గుంతలమయంగా మారిన బసవాపురం మట్టి రోడ్డులో వరి నాటడం, బురదగా ఉన్న రోడ్డులో పడుకొని వినూత్న రీతిలో పొర్లు దండాలు పెడుతూ అయ్యా జగనన్న సుమారు 40 సంవత్సరాల క్రితం ప్రాణం పోసుకున్న మా గ్రామానికి ప్రభుత్వాలు మారుతున్నా గ్రామానికి వెళ్ళే రోడ్డు దుస్థితి మారకపోవడం విచారకరం అని నినాదాలు చేస్తూ మట్టి రోడ్డులో పొర్లుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం నుండి సిమెంటు రోడ్డు కోసం వివిధ సంఘాలతో కలిసి పోరాటం చేసినప్పటికీ వివిధ రాజకీయ పార్టీల నాయకులు గానీ, జిల్లా అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. వర్షం వస్తే రోడ్డు బురదమయంగా మారి పాదాచారులతో పాటు వాహనదారులు కూడా క్రిందపడక తప్పడం లేదు. దశాబ్దాల తరబడి ప్రభుత్వాలు మారుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మాత్రమే మిగిలాయని, రోడ్డు మాత్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని వారు అసహనం వ్యక్తం చేశారు. వర్షాలు వస్తే గ్రామస్తులకు గుంతల మట్టి రోడ్లు వెంబడి నరకయాతన తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు ముంపు వాసులమైన బసవాపురం గ్రామస్తుల ఆవేదన గుర్తించి వెంటనే మట్టి రోడ్డు స్థానంలో సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలని 15వ వార్డు మెంబర్ రాజేష్‌తో పాటు గ్రామస్తులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.

సిమెంటు రోడ్డు వేయాలని పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న వార్డు మెంబర్

జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తే వేటు తప్పదు

- జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

తంబళ్లపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణంలో అధికారులు అలసత్వం వహిస్తే వేటు తప్పవని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిష పీఎస్ హెచ్చరించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆరు మండలాల హౌసింగ్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా పక్కా గృహం కోసం పేదవారు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మండలాల వారిగా జగనన్న ఇళ్ల నిర్మాణంపై సమీక్ష జరిపి పలువురు ఇంజినీరింగ్ అసిస్టెంట్ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతంతో పాటు వెంటనే బీబీఎల్ చేయించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం ప్రొగ్రెస్ సక్రమంగా లేకపోవడంతో ఆగ్రహించి నేను వస్తానని చెప్పినా ఇంత నిర్లక్ష్యమా అని తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. నెల రోజుల్లో ప్రతి ఒక్క పక్కా ఇళ్లు నిర్మాణ దశకు రావాలని లేదంటే సస్పెండ్ చేయక తప్పదని హెచ్చరించారు. ఇంటి స్థలాలు లేని వారికి వెంటనే స్థలాలు పంపిణీకి రెవెన్యూ అధికారులు చొరవ చూపాలన్నారు. జియో ట్యాగ్ సమస్యలు వస్తే తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో 12552 పక్కా గృహాలు మంజూరు కాగా ప్రస్తుతానికి 3803 నిర్మాణ దశలో ఉన్నట్లు చెప్పారు. వారం లోపు ఇంటి స్థలాలు లేని వారికి సంబంధిత తహసీల్దారులు వారికి కేటాయించిన స్థలాన్ని చదును చేసి ప్లాట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టి వేగవంతం చేయాలని సూచించారు. వారినికి ఒక సారి తహసీల్దారు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు జగనన్న పక్కా గృహ నిర్మాణాలపై దృష్టి సారించి త్వరగా పూర్తి కావడానికి కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దారులు, హౌసింగ్ ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రెండవ దశ నాడు-నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాన

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, కార్పొరేషన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

కడప, సెప్టెంబర్ 9 : రాష్ట్ర ప్రజల సంక్షేమమే.. రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 44వ డివిజన్ సచివాలయం-2 పరిధిలోని నబీకోట చౌడమ్మ దేవాలయం, సాయిబాబా గూడు, పాత సున్నంబట్టీలు ప్రాంతాలతో పాటు.. కాగితాల పెంటలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ఆధ్వర్యంలో సాగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు.

మనబడి నాడు నేడు 2వ దశ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

మనబడి "నాడు-నేడు" 2వ దశ అభివృద్ధి పనుల్లో భాగంగా.. 44వ డివిజన్ కాగితాలపెంట పరిధిలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో రూ.35 లక్షల వ్యయంతో.., తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలో రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజద్ బాషా శంకుస్థాపన చేశారు. అనంతరం.. అక్కడి పాఠశాలలో పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని.. ఉపముఖ్యమంత్రి రుచి చూసి.. పాఠశాల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విద్యారంగానికి పెద్దపీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. గ్రామీణ స్థాయి నుండి అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రశంసించారు. జగనన్న అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్య దీవెన.. వంటి పథకాలతో.. పేదవిద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా.

ప్రభుత్వ వైద్యశాలలో కుష్ఠు వ్యాధికి ఉచిత చికిత్స

అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఖాదర్ వల్లీ

మైదుకూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పుల్లూరు సచివాలయం పరిధిలో గల పూసల కొట్టాలు గ్రామంలో ఉన్న కుష్ఠు వ్యాధి గ్రాస్తున్ని జిల్లా కుష్ఠు మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వల్లీ సందర్శించి జాగ్రత్తలు, సలహాలు, సూచనలు, ఇచ్చి ఆయనకు ధైర్యం కలిగించారు. కుష్ఠు వ్యాధి ఉన్న వారికి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు ఉచితమని ఆయన అక్కడ ఉన్న ప్రజలకు తెలియజేశారు.కుష్ఠు వ్యాధి ప్రాణంతకం కాదని, ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధి శరీర భాగంలో స్పర్శ, నొప్పి లేని పొడలు, ఉంటే కుష్ఠు వ్యాధి సోకే ప్రమాదం ఉందని, అనుమానం వచ్చినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన ప్రజలకు వివరించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా నయం చేయవచ్చన్నారు. చేతుల నుంచి వస్తువులు జరిపోవడం, అరిచేతులు, అరికాళ్ళ స్పర్శ కోల్పోవడం, తెలియకుండానే చేతులకు కాళ్లకు బొబ్బలు రావడం వంటి లక్షణాలు ఉంటే ఈ వ్యాధికి కారణమతుందన్నారు. అలాగే క్షయ వ్యాధి పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వెంట ఫిజియోతెరిపిస్ట్ విక్టర్ మనోహర్, వారి సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ బాలకొండ్రాయుడు, మండల ఆరోగ్య విస్తరణ అదికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సూపర్ వైజర్ సునీల్ కుమార్, పంచాయతీ సెక్రటరీ పి.శ్రీనివాసులు, ఏఎన్ యం వేంకటసుబ్బమ్మ, ఎల్.డి కంప్యూటర్ ఉదయ్ కుమార్, ఆశా కార్యకర్తలు నూర్జాహన్, సునీత, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా అదనపు డిఎంహెచ్‌ఓ

మైదుకూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

శుక్రవారం వనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమానికి జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డా క్టర్ ఖాదర్ వల్లీ సందర్శించారు. ఈ సందర్భంగా డా క్టర్ ఖాదర్ వల్లీ మాట్లాడుతూ గర్భం దాల్చిన వారు ప్రభుత్వ వైద్యశాలలో పేరు నమోదు చేసుకుంటే గర్భం దాల్చిన నుంచి ప్రసవం వరకు పరీక్షలన్ని ఉచితంగా పొందవచ్చునని, మాతా శిశు సంరక్షణ బాధ్యత అంతా ప్రభుత్వానిదేనన్నారు. పిహెచ్‌సి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మల్లేష్, డాక్టర్ తస్నీమ్ పాతిమా, సిహెచ్ఓ సుబ్బరాయుడు, పిఎంఎన్ ప్రమీల, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్యసిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తామని కడప పాఠశ్శాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం కడప పట్టణంలోని హెజమ్మాడి రీజనల్ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాల స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ, దేశ భక్తి, క్రమశిక్షణను విద్యార్థుల్లో పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందంజలో ఉందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ గల విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ ఉత్తర్వులు 27 ప్రకారం రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లందరూ సేవా భావం కలిగి శిక్షణతో పని చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం వారంలో ఒక రోజు స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ఒక పీరియర్ కేటాయించడం జరిగిందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌లో 24 నుంచి 32 మంది విద్యార్థుల వరకు ఉంటారన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా తగిన యూనిట్లను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులలో ఒకరిని స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులుగా ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నియమించుకోవచ్చన్నారు. వారికి గౌరవ వేతనం చెల్లించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్ కడప, అన్నమయ్య జిల్లాల కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, కోశాధికారి టీవీ రమణయ్య, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మికర్, వివిధ పాఠశాలల యూనిట్ లీడర్లు పాల్గొన్నారు.

మోతాదు...మించుతున్నారు...

(మొదటి పేజీ తరువాయి)

రాదని నిపుణులు తెలుపుతున్నారు. ఎరువులు, పురుగుల మందులు వినియోగించడం వల్ల దిగుబడి రాకపోగా రైతులపై అదనపు భారం పడుతుందంటున్నారు. ఇదే రకంగా ఎరువులు వేయడంతో పంటలు దెబ్బతినడంతో పాటు పురుగుల ఆశిస్తాయని తెలిపారు. వరి పంటలతోపాటు మరి కొందరు రైతులు మొక్కజొన్న పసుపు, జొన్న, సజ్జ, రాగి పంటలతోపాటు ఇతర పంటలను వేశారు. వరిసాగు చేస్తున్న రైతులు కాంప్లెక్స్ ఎరువుతో పాటు ఎకరాకు మూడు బస్తాల యూరియాను వాడుతున్నారు. ప్రతి పంటకు దాదాపు నాలుగు బస్తాల ఎరువులను వేస్తున్నారు. వరిపంటకు ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువుతో పాటు రెండు బస్తాల యూరియా సరిపోతుందని నిపుణులు చేప్పుకొస్తున్నారు. వరికే కాకుండా ఇతర పంటలకు కూడా యూరియాను అధిక మోతాదుల్లో వినియోగిస్తున్నారు. శాస్త్రవేత్తలు నిర్ణయించిన దానికన్నా రైతులు ఎక్కువుగా వినియోగించడం వల్ల భూముల్లో సారం దెబ్బతిని భవిష్యత్తులో పంటలు వేసినా దిగుబడి రాని పరిస్థితి ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఏదిఏమైనా పంటలు బాగా పండాలని, కాపు బాగా రావాలన్న ఉద్దేశ్యంతో యూరియాను అధికంగా వాడుతున్నారు. ఇలాంటి రైతులకు సంబంధిత అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

రాయవరం మాజీ సర్పంచ్ టి.వి. రమణ మృతి

సుండుపల్లి, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

రాయవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తుమ్మల వెంకటరమణ అనారోగ్యంతో మూడు రోజుల కిందట తిరుపతి హాస్పిటల్‌లో జాయిన్ కాగా అక్కడి వైద్యుల సలహా మేరకు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తరలించి అక్కడ ట్రీట్మెంట్ ఇస్తుండగా రాత్రి 11.15 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. ఆయన ఆత్మశాంతి కలగాలని మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో టిడిపి, వైసిపి నాయకులు ఆయన అభిమానులు బంధుమిత్రులు హాజరై నివాళి అరి ్పంచారు.

బడుగు బలహీనవర్గాలకు వరం లాంటిది

పెనగలూరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాకు కంప్యూటర్ ల్యాబ్ వరం లాంటిదని ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్‌లో నైపుణ్యం పొందేందుకు నిరుద్యోగులకు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కో బ్యాచ్ 30 మంది తరపున 2 బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తారని, శిక్షణ పొందిన నిరుద్యోగులు వారి నైపుణ్యం, నేర్చుకొన్న కోర్సును బట్టి ఉద్యోగం పొందేందుకు సువర్ణ అవకాశమని ఆయన అన్నారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ ఛర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3 కంప్యూటర్ నైపుణ్య శిక్షణ కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవరగ ంలో ఒకటి, సంబంధిత మంత్రి నియోజకవర్గంలో మరొకటి, మన ప్రాంతంలో 1 మంజూరు చేశారని, ఈ అవకాశాన్ని మారుమూల ప్రాంతమైన మన ప్రాంతీయులు సద్వినియోగం చేసుకొని సంస్థకు మంచిపేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వరప్రసాద్, ఎంఇఒ జయవేలు, ప్రిన్సిపల్ సహజబెస్లి, అన్నమయ్య జిల్లా రైతు వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, స్కూలు కమిటి ఛైర్మన్ గుండ్లూరు శివ, వైస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 9 ప్రభాతార్త :

అన్నమయ్యజిల్లా మదనపల్లెలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళాను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, ఏపిఎస్ఎస్‌డిసి, ఏడిఎస్‌డిఓ ఆరిఫ్, జూనియర్ ఆఫీసర్ రమణల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళా ఏపి రాష్ట్రనైపుణ్యాభివృద్ధిసంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి), బీసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళాను నిర్వహించడం జరిగింది. ఈ జాబ్‌మేళాలో 286 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 53మంది ఉద్యోగాలకు ఎంపికైయ్యారని, 62మంది వరకు ఉద్యోగాల ఎంపికకు పరిశీలనలో ఉంచామన్నారు. ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంత నిరుద్యోగుల కోసమే జాబ్‌మేళాను నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాబోయే జాబ్‌మేళాల్లో అంతర్జాతీయ కంపెనీలకు పిలిపించి జాబ్‌మేళాలు నిర్వహించడానికి శాయశక్తులా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటశివారెడ్డి, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు, యూనియన్ లీడర్లతో సీఐ సమావేశం

కమలాపురం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

కమలాపురం పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లు, యూనియన్ లీడర్లతో శుక్రవారం సీఐ రవీంద్రనాథ్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన కమలాపురం పరిధిలోని ఆటో వారంతా పీఎస్ నంబరు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరించారు. ఆటో నడిపే ప్రతి డ్రైవరుకు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని, అవసరమైతే రవాణా శాఖ అధికారులతో కూడా తాను మాట్లాడి లైసెన్సు వచ్చేలా సహాయం చేస్తానని సీఐ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.

మూతపడిన టమోటా మండీలు

కురబలకోట, సెప్టెంబర్ 9 ప్రభాతార్త :

దిగుబడులు లేక, గిట్టుబాటు ధరలు లభించక పోవడంతో అంగళ్ళులోని టమోటా మండీలు మూతపడ్డాయి. సంవత్సరానికి పదినెలలు పాటు టమోటా మండీలు నిర్వహించేవారు. ఈ ఏడాది పట్టు మని మూడునెలలు మాత్రమే నిర్వహించారు. ఆరంభంలో టమోటా ధరలు ఓ మాదిరిగా పలికాయి. తరువాత మే, జూన్‌నెలలో టమోటాలు క్రేట్ రూ.2,500లు వరకు ధరలుపలికాయి. దీనిని ఆసరాగా చేసుకొని రైతులు అధిక విస్తీర్ణంలో సుమారు 2500హెక్టార్లు సాగు చేశారు. ఎకరా టమోటాసాగుకు రూ.1.50నుంచి 2లక్షల వరకు వ్యయం చేశారు. దిగుబడులు ఆశించిన మేరకే వచ్చాయి. అనంతరం టమోటాలు మార్కెట్‌కు తీసుకెళ్ళగా ధరలు ఆశించిన స్థాయిలో రాలేదు. 30కిలోల క్రేట్ రూ.50ల నుంచి 170ల వరకు పలికాయి. ధరలు లేనందున, టమోటాలకు ఊజిగ, తెగుళ్ళు సోకడంతో కాయలు నాణ్యత తగ్గిపోవడంతో ధరలు అంతంత మాత్రంగానే ఉండడంతో రైతులు కాయలు కోయకుండా చెట్లల్లోనే వదిలివేశారు. నష్టాలు రావడంతో చేసేది లేక రైతులు మండీలకు తీసుకువచ్చేందుకు ఖర్చులు చేతిగుండా భరించాల్సి వచ్చేది. దీంతో బళ్ళారి, అనంతపురం, మడకశిర, హిందూపురం, కళ్యాణదుర్గం, రాయదుర్గం తదితర ప్రాంత వ్యాపారులు ఈ కాయలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో చేసేదిలేక మండీ వ్యాపారులు మూయాల్సి వచ్చింది. దీంతో వేలంపాటల్లో టమోటా మండీలను దక్కించుకొన్న నిర్వాహకులు సైతం నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది.

పోలీసుల చర్యలను ఖండించిన పర్వీన్‌తాజ్

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

పిటిఎంలో అన్నా క్యాంటిన్ ప్రారంభానికి వైకాపా ప్రభుత్వం ప్రోద్భలంతో పోలీసులు అడ్డుపడడం సిగ్గుగా ఉందని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం.పర్వీన్‌తాజ్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆకలితో అలమటించే పేదలకు పట్టెడు అన్నం పెట్టే కార్యక్రమాన్ని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో పిటిఎంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే ఓర్వ లేని వైసిపి ప్రభుత్వం పోలీసులు అండతో దౌర్జన్యాలు చేయిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు అందరూ కలసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా సహకరించినందుకు కార్యానుముఖు లైనందుకు ఆమె అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టా చంద్రమోహన్‌రెడ్డి, ప్రభాకర్, వేణు, రమణ, సూరప్ప పాల్గొన్నారు.

జడ్పిటిసి ఉపాధ్యాయురాలైన వేళ

కలికిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

కలికిరి మండలం జడ్పిటిసి, జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు అయిన కాకర్ల పద్మజ శుక్రవారం ఉపాధ్యాయురాలై విద్యార్థినులకు ప్రభుత్వ పథకాలపై, విద్యార్థుణిల సమస్యలపై అవగాహన కల్పించారు. శుక్రవారం కలికిరి జడ్పిటిసి కాకర్ల పద్మజ స్థానిక జడ్పి బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యాదీవెన, జగనన్న కిట్లు అందుతున్నాయా లేదా అన్న వాటిపై ఆరాతీశారు. అదే విధంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు,ఉత్తీర్ణతశాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థినిలకు విద్యను అందిస్తున్న పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణంలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి పనులు నాణ్యంగా ఉండేలా చూడాలని హెచ్ఎం వెంకటలక్ష్మిని ఆదేశించారు. పొట్టేకులవారిపల్లెలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. చిన్నారులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పి హైస్కూల్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, ఐసిడిఎస్ అంగన్‌వాడీ కార్యకర్తలు వనజ, పలువురు పాల్గొన్నారు.

దంత సమస్యలకు ఆధునిక చికిత్స

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

అన్ని రకాల దంత సమస్యలకు ఆధునిక చికిత్స అందిస్తామని డా.కార్తీక్ పేర్కొన్నారు. నగరంలోని మొట్ట మొదటి సారిగా మాక్సిల్లో ఫేసియల్ సర్జరీ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చా మన్నారు. విరిగిన ముఖం ఎముకలకు సర్జరీ చేస్తామని తెలిపారు. నోటిలో ముఖమునకు వచ్చే గడ్డలు, కణతులు, నోటి క్యాన్సర్‌కు శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, పేషియల్, ఈస్థటిక్ ట్రీట్‌మెంట్ చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి తహసీల్దారు సీవీ సుబ్బన్న, ప్రముఖ వైద్యులు హుసేన్, చంద్ర ఓబులరెడ్డి, కృష్ణ కిశోర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మోహన్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 9 ప్రభాతార్త :

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మొలకలచెరువు మండలంలో చోటు చేసుకొంది. ములకలచెరువుకు చెందిన శంకరప్ప(65) సొంత పనులపై ద్విచక్రవాహనంలో వేపూరికోటకు వెళ్ళాడు. పనులు ముగించుకొని తిరిగి స్వగ్రానికి వెలుతుండగా మొలకలచెరువు రైల్వేగేటు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలు గురయ్యాడు. 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

వేంపల్లెలోని శ్రీరామ్‌నగర్ ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్‌చాన్ అనే వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మృతురాలి తల్లి టప్పా బీబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. వేంపల్లెకు చెందిన షేక్ బాబావలితో ప్రొద్దుటూరు మండలం బొజ్జారుపల్లె గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌చాన్‌కు 15ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెళ్లైన కొన్ని సంవత్సరాల అనంతరం భర్త షేక్ బాబావలి జీవనోపాధి కోసం కువైట్‌కు వెళ్లారు. భర్త కొద్ది నెలల క్రితం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

శ్రద్ధాంజలి ఘటించిన బద్వేలు న్యాయవాదుల సంఘం

బద్వేలు, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :

బద్వేలు న్యాయస్థాన ప్రాంగణంలో శుక్రవారం బద్వేలు న్యాయవాదుల సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, ఆర్.ఆర్.వర్మ, జనరల్ సెక్రటరి డి.బ్రహ్మ రెడ్డి మరియు పలువురు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం తరుపున ఉపాధ్యక్షులు మరియు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు ఇటీవల అకాల మరణం చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది డి.ఏ.కుమార్ మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ ఆయన న్యాయవాద వృత్తిలో చేసిన సేవలను నెమరువేసుకుంటూ ఎంతో మంది యువ న్యాయవాదులకు మార్గదర్శకుడై వివిధ రకాల వ్యాజ్యాలను తనదైన శైలిలో వాద, ప్రతివాదనలు వినిపిస్తూ అత్యధికులకు న్యాయాన్ని చేకూర్చిన ఘనత ఒక్క డి.ఏ.కుమార్ కే దక్కిందని, ఆయన మృతి ఆయన కుటుంబమునకే గాక న్యాయవాదులందరికీ తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, భవిష్యత్తులో ప్రతి ఒక్క న్యాయవాది ఆయన బాటలో నడిచి ఆయన అపార జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ఆయన పేరును సార్థకత చేయాలని ప్రసంగిస్తూ ఆయన మరణాన్ని జీర్ణించుకోలేమని న్యాయవాదులు అన్నారు. న్యాయ వాద గుమస్తాలు, న్యాయమూర్తులు శ్రద్ధాంజలి ఘటించారు.

నాణ్యమైన బ్రిక్స్ సరఫరా చేయాలి

సాయిరెడ్డీస్ సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

వినియోగదారులకు నాణ్యమైన సిమెంట్ బ్రిక్స్ తయారు చేసి పంపిణీ చేయాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం నారాయణరెడ్డిగారి పల్లె దగ్గర ఉన్న జగనన్న కాలనీలో సాయిరెడ్డి ఏర్పాటు చేసిన సాయి రెడ్డీస్ సిమెంట్ బ్రిక్స్ కంపెనీ మినీ ఇండస్ట్రీని ఆయన ప్రారంభించారు. అంతకుముందు వేద పండితులచే పూజలు నిర ్వహించారు. అనంతరం శుభ ముహుర్తంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్టింగ్ చేసి సిమెంట్ బ్రిక్ ్స పెంనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు సరఫరా చేసి సిమెంట్ బ్రిక్ ్స నాణ్యమైనవిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కంపెనీ యజమానికి సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన పక్కా గృహాల వారు వారి ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన వారు సిమెంట్ బ్రిక్స్ తీసుకునే విధంగా జగనన్న కాలనీలోనే బ్రిక్ ్స కంపెనీ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. సరసమైన ధరలకు సిమెంట్ బ్రిక్స్ అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్రిక్స్ కంపెనీ యజమానులు బోడిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపిటిసి నాగసుబ్బమ్మలు పేర్కొన్నారు. కంపెనీలో వెంటనే బ్రిక్ ్స తయారీ ప్రారంభించడం జరుగుతుందని, కాలనీలో అవసరమైన అందరికీ సిమెంట్ బ్రిక్స్ అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్‌బాషా, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్,ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీని వాసులు రెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, బేపారి మహమ్మద్ ఖాన్, వి.వి.ప్రతాప్‌రెడ్డి, ఆసీఫ్ అలీఖాన్, జానం రవీంద్రయాదవ్, జిన్నాషరీఫ్, సర్పంచ్‌లు నాగభూషణరెడ్డి, నాగరాజ, ఎంపిటిసిలు శ్రీధర్‌రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

చట్టసభల్లో ప్రాధాన్యతను తగ్గించేందురే సీఎం కుట్ర

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చట్ట సభల్లో ప్రాధాన్యతను తగ్గించేందుకే కుట్ర పడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లెలోని రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో దుర్మార్గపు పాలన సాగుతోందని చట్టసభల్లో ప్రాధాన్యతను తగ్గించేందుకే సీఎం అనేక విధాలుగా పన్నాగాలు పడుతున్నారని ప్రభుత్వ అసమర్థతను ప్రతిపక్షం నిలదీస్తోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నారు. కనీసం సంవత్సరానికి 24 రోజులు కూడా చట్ట సభలు నిర్వహించలేదని వ్యవసాయ రంగం నుంచి సంక్షేమం వరకు అన్ని రంగాలలో కూడా ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. 30 ఏళ్లుగా నీళ్లు రాని ప్రస్తుతం ఉధృతంగా ప్రవహిస్తున్న డ్యాములు కొట్టుకుఎపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గాలివీడు క్లస్టర్ ఇన్‌ఛార్జి సత్యారెడ్డి, నాయకులు వేదమూర్తిరెడ్డి, అలీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల పాలనలో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు

టిడిపి కార్యాలయ ప్రారంభోత్సంలో పుత్తా

ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం : ఎంపిపి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం సోములవారి పల్లె పంచాయతీలోని ప్రజల సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ మోపూరి ప్రశాంతి వెల్లడించారు శుక్రవారం ఈశ్వర్ రెడ్డి నగర్‌లోని రామాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంక్షేమ పథకాల లబ్ధి తీరు తదితర అంశాలపై ఆరా తీశారు. సోములవారిపల్లె పంచాయతీ 1వ సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాలలో 13 కోట్ల 40 లక్షల రూపాయలు నగదును జమ చేశారన్నారు. పంచాయతీలో 338 మంది ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే పంచాయతీలో 70 శాతం అభివృద్ధి పనులు జరిగాయని భవిష్యత్తులో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాచమల్లు ఆశీస్సులతో త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు పంచాయతీలో రైతు భరోసా కేంద్రం, డిజిటల్ లైబ్రరీ, పాల సెంటర్ లను నిర్మిస్తున్నామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో సోములవారిపల్లె పంచాయతీలో అత్యధిక మెజారిటీని సాధించి ఎమ్మెల్యే రాచమల్లుకు బహుమతిగా అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి ఎంపీటీసీలు పల్లా లక్ష్మీదేవి గూడూరు వెంకటేష్ మరియు వార్డు మెంబర్లు వైసిపి మహిళా నేతలు గోటూరు బాలగురమ్మ తదితరులు పాల్గొన్నారు.

పని చేయని అధికారులు మాకు అవసరం లేదు

మండలమీట్‌లో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

ప్రజల చెంతకు ప్రభుత్వం రావాలని జగన్ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ కు తూట్లు పొడుస్తున్నారని ఇలాంటి అధి కారులు మాకు అవసరం లేదని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి మండల మీట్‌లో నిప్పులు చెరిగారు. శుక్రవారం మండల మీట్ ఎంపీపీ అనసూయ ప్రారంభించగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవల సచివాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికారులు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో లేని విధంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అహర్నిశలు అభివృద్ధి కోసం శ్రమిస్తుంటే అధికారులు అలసత్వం వహించడం సమంజసం కాదని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ రాజ్ ఏఈ హరినాథ్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తి కాని సచివాలయాలు, ఇతర అభివృద్ధి పనులు, సీసీ, బీటీ రోడ్లు త్వరగా పూర్తవ డానికి కృషి చేస్తామన్నారు. తహసీల్దారు కళావతి మాట్లాడుతూ మండలంలో ఈ క్రాప్ బుకింగ్, భూముల రీ సర్వే కార్యక్రమాలు ముమ్మరం చేసినట్లు చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ ఎమ్మెల్యే సహకారంతో మల్లయ్యకొండపై తాగునీటి ట్యాంక్, ఏనుగు మల్లమ్మ వద్ద ట్యాంక్, జలజీవన్ మిషన్, మహిళలకు పబ్లిక్ టాయిలెట్లు, నాడు-నేడు పనులు, జగనన్న కాలనీల్లో నీటి సౌకర్యంపై వివరించారు. వ్యవసాయ అధికారి రమణ కుమార్, హార్టికల్చర్ అధికారి తేజస్విని, డాక్టర్ నిరంజన్ కుమార్‌రెడ్డి హౌసింగ్ ఏఈ, ఐకేపీ ఏపీఎం మురళీ, ఐసీడీఎస్ సీడీపీవో నాగవేణి, ఆర్టీసీ, సెరికల్చర్ శాఖల అధికారులు మాట్లాడారు. మండల మీట్‌కు హాజరు కాని అధికారులను వివరణ కోరాలని ఎంపీపీ అనసూయ, ఎంపీడీవోకు సూచించారు. సమావేశంలో ఎంపీ డీవో ఆనంద్‌కుమార్, ములకలచెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజనీ సురేంద్ర, సర్పంచ్‌లు నీలూ మైనుద్దీన్, వైస్‌ప్రెసిడెంట్ కోటిరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ భార్గవ్‌రెడ్డి, రాష్ట్రపద్మశాలి సంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సరోజమ్మ మండలంలోని అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు

11న ఎంఈఎఫ్ జాతీయ సమావేశం

జమ్మలమడుగు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 11న ఆది వారం ఉదయం 10 గంటలకు విజయ వాడలోని శైలజా థియేటర్‌లో జరిగే ఎంఈఎఫ్ జాతీయ సమావేశాన్ని జయ ప్రదం చేయాలని ఉమ్మడి కడప జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు పిచ్చికబాబు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు, ఏపీ ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, తెలంగాణ ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర వరప్రసాద్ వివిధ రాష్ట్రాల ఎంఈఎఫ్ ముఖ్య నేతలు పాల్గొంటారన్నారు.

నీట్‌లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల హవా

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బుధవారం విడుదలైననీట్ (యూజీ)2022 ఫలితా లలో ప్రొద్దుటూరు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయం సాధించారని బి. బిందు 665 మార్కులతో జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 232వ ర్యాంకు (హాల్ టికెట్ నెంబర్ 220410473665) మరియు యమ్ నందిని 658 మార్కులతో జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 314 ర్యాంకు (హాల్ టికెట్ నెంబర్ 220410790992) సాధించారని ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలోతెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ఏజిఎం నాగిరెడ్డి మాట్లాడుతూ స్కూలు నుంచి పిల్లలను సరికొత్త శిక్షణ విధానంతో, అత్యుత్తమ ఉపాధ్యాయులు చేత యాక్టివిటీ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీతో మరియు ప్రత్యేకంగా రూపొందించిన ఐకాన్,సి బ్యాచ్,మెడికాన్ వంటి ప్రోగ్రామ్స్ వలన ఈ విజయం సాధించామని అన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ మురళి మరియు ఇన్చార్జి సుధాకర్, నాగేంద్ర, వరలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఒంటేరు శ్రీనివాసులరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ జెఎసి

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ పాలిటెక్నిక్ అధ్యాప కుల జేఏసీ తరపున ఇన్ సర్వీస్ ట్రైనింగ్ సమయాన్ని పొడిగించేందుకు కృషి చేసిన ఒంటేరు శ్రీనివాసులరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 7వ సిపిసి ఏఆసిటిఈ నిబం ధనలు మార్చి 1, 2019 లో నుండి అమలుకు వచ్చాయని, ఈ నిబంధనలు అనుసరించి ప్రమోషన్ కొరకు ఉండవలసిన ట్రైనింగులు జులై 31, 2022 లోపు చేసి ఉండాలని, అయితే కరోనా కారణంగా ఏ ఒక్క ఉపాధ్యాయునికి ట్రైనింగులు చేసుకునే అవకాశం రాలేదని, ఈ విషయాన్ని ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఏఆసిటిఈ దృష్టికి తీసుకువెళ్లారని, ట్రైనింగులు పూర్తి చేసుకోవడానికి పెట్టిన గడువు తేదీని జులై 31, 2024 పొడిగించాలని కోరగా, ఏఆసిటిఈ తన అభ్యర్థనను పరిగణించి గడువు తేదీని సవరిస్తూ ఏఆసిటిఈ ఒక పబ్లిక్ నోటీసు ను విడుదల చేసింది.

వైకాపా కార్యకర్తకు పరామర్శ

పులివెందుల రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ఆర్‌సీపీ కార్యకర్త ప్రశాంత్‌ను సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, ఇతర వైఎస్ఆర్‌సీపీ నాయకులు పరామర్శించారు. పులివెందులలోని వైఎస్ రాజారెడ్డి కాలనీలో ఉంటున్న వైఎస్ఆర్‌షీపీ ప్రశాంత్ బుధవారం ప్రమాదవశాత్తు బైకు నుండి కిందపడి గాయపడి చికిత్స పొందుతున్నాడు. దీంతో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సూచన మేరకు రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్, ఇతర వైకాపా నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి అధైర్యపడవద్దని అండగా ఉంటామన్నారు. ప్రశాంత్ కుమార్ కుటుంబానికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, సిద్దయ్య, డేనియల్, మూలి మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు ఎమ్మెల్యే ఆపన్న హస్తం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం సోముల వారి పల్లె పంచాయతీ పరిధిలోని ఈశ్వర్ రెడ్డి నగర్ లో నివసించే నిరుపేద వృద్ధులు ఉల్చాల చౌడమ్మ భర్త ఉల్చాల వెంకట దాసు,ఎం లక్ష్మీదేవి అనే మహిళకు ఆపన్న హస్తం అందించి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉంచాలా చౌడమ్మకు ముగ్గురు కుమారులు ఉన్నా కేవలం వచ్చే పింఛన్ తో తన బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్న పరిస్థితిని ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తీసుకువచ్చింది తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వారికి ఆరు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు వైసిపి మహిళా నేతల చేతుల మీదుగా శుక్రవారం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఎం లక్ష్మీదేవికి 10000 రూపాయలు మహిళా నేతల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోపురు ప్రశాంతి ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య ఎంపిటిసిలు గోటూరు వెంకటేష్ పల్లా లక్ష్మీదేవి కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి వైసిపి మహిళా నేతలు గజ్జల కళావతి, గుమ్మల్ల పద్మ గోటూరు బాలగురమ్మ మాజీ ఎంపీటీసీ ఉమ్మడిశెట్టి రామసుబ్బుమ్మ , వైఎన్ఆర్‌సిపి నాయకులు సెల్ సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి వీల్‌చైర్లు, స్ట్రెచ్చర్లు వితరణ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి మూడు స్ట్రెచ్చర్లు మూడు వీల్ చైర్‌లు మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు మొహమ్మద్ గౌస్ మురళీధర్ రెడ్డి షేక్ మునీర్ చేతుల మీదుగా జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ కు వితరణగా అందజేశారు. ఇటీవల కడప ఎంపీ అవినాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసేందుకు సందర్శించిన సమ యంలో రోగులను తీసుకువెళ్లేందుకు స్ట్రెచ్చర్లు చైర్లు లేక ఇబ్బందులు పడుతున్నా రని తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సి ఎస్ ఖాజా మొహిద్దిన్ స్ట్రెచ్చర్లు వీల్ చైర్లు వితరణగా ఇస్తానని నాడు తెలిపిన విధంగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి యువ నాయకులు ఇద్రిస్, కదిర్, సుల్తాన్, ఆసిఫ్, మరియు ముస్లిం మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

పెద్దమండ్యం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అధికారుల పనితీరు సరిలేదని ఏ పనులు జరిగినా ప్రజాత్రినిధులకు తెలప డం లేదని వారి ఇస్టాసార ంగా పనులు చేసుకుంటా వెళ్ళితే ప్రజాప్రతినిధులు ఎందుకని పెద్దమండ్యం, సిగొల్లపల్లె, కలి చెర్ల, ఎన్‌వోపల్లె సర్పంచులు, ఎంపిటిసిలు ప్రశ్నించారు. రెండునెలలుగా తాసీ ల్దార్ నిర్మలమ్మ ఇండ్ల నిర్మాణా నికి పట్టాలు ఇవ్వకుండా వేధిస్తుందని, నాడు నేడు పనుల్లో పాఠశాల ఛేర్మెన్‌లకు తెలియకుండా పనులును పాఠశాల ఉపాధ్యా యులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం సంతకాలు చేయ డానికి ఛేర్మెన్లను వినియోగించుకుంటున్నారని ప్రశ్నించారు. దీంతో సభలో కొంత గందరగోళ వాతావరణం నెల కొ ంది. అనంతరం ఎంపిడివో స్పందించి ఇరువురికి సర్దిచెప్పి వివాదం సద్దుమణిగేలా చేశారు. అనంతరం ఎంపిఎ పూర్ణ చంద్రిక మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అందరు అధికారులు దృష్టి సారించి సమస్య లను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ట్రాన్‌పార్మర్లు మంజూరులో జాప్య, పోల్‌లు ఏర్పాటు నెలలో పరిష్క రిస్తామన్నారు. నీటిపారు దలశాఖలో 67లక్షల తోడ్రైనేజి,పైప్‌లైన్‌లకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. హెల్త్ సెంటర్లను మరమ్మ తులు, నిర్మాణం త్వరగా చేపట్టాని కోరారు. పాడిరైతు లకు కందులు, మొక్క జొన్న రాయితీపై అందిస్తు న్నట్లు, పశువైద్యాదికారి విక్రంరెడ్డి అన్నారు. హౌసింగ్ పనులు వేగవంతం చేయాలని బిల్లుల్లో జాప్యం జరగదని అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ తెలిపారు. అన్నిశాఖల్లో అధికారులు పనుల్లో జాప్యం జేయకుండా విధులు సకాలంలో నిర్వహించి సమస్యలను పరిష్క రించాలని ఎంపిపి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాషా, ఎంపిటీసి జయరాం, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, ఎంపిడివో శ్రీధర్, జడ్పీటీసి పీరమ్మ, రమేష్, విశ్వనాథ, గుర్రం చంద్రా, మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా రామేశ్వరి గణపతి నిమజ్జనం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం రామేశ్వ రం వీధిలోని శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నిమర్జనం మహోత్సవ ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు ఊరేగింపులో పాల్గొన్నారు. కేరళ వాయిద్యాలతో భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా గణపతి ఊరేగింపు నిర్వహించారు డబ్బు వాయిద్యాలు సాంప్రదాయ వేషాలు భక్తులను అలరించాయి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి దమల్ భాష పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ఎన్ రాధారెడ్డి మరియు రామేశ్వరం ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సాంకేతిక సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక వైస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగంలోని విద్యార్థులు శుక్రవారం జాతీయ విద్యార్థి సాంకేతిక సదస్సును కళాశాల సెమినార్ హాలునందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైవి యూనివర్శిటీ రిజిస్టార్ ఆచార్య దుబ్బాక విజయరాఘవ ప్రసాద్ విద్యార్థులకు ఆధునిక ఎలక్ట్రానిక్ విభాగం సాంకేతిక అంశాలపై వివరించారు. అనంతరం ప్రధానాచార్యులు ప్రొఫెసర్ సి నాగరాజు, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసెసర్ కెవి రమ ణయ్య ఆధునిక ఎలక్ట్రానిక్ అంశాలపై విద్యార్థులకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై వివిధ ఎలెక్ట్రానిక్ అంశాలపై వారి ప్రాజెక్టులను, ఆర్టికల్స్ ను వివిధ అంశాలపై వారి పోస్టర్సును ప్రదర్శించారు. కార్యక్రమము చివరలో క్విజ్ నిర్వహించారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు రిజిస్ట్రారు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమాన్ని కన్వీనర్ యస్.షఫిఉల్లా బాషా నిర్వహించారు.ఇందులో పాల్గొన్న అతిథితులకు విద్యార్థులకు ఓటప్ ధాంక్స్ చెప్పారు. కార్యక్రమానికి డా బిపి సంతోష్‌కుమార్ కోఆర్డినేటర్‌గా వ్యవహ రించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే తగిన మూల్యం

ములకల చెరువు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

మండలంలోని గూడుపల్లె, ఎర్ర కుంట రహదారి ప్రమాద స్థితికి చేరింది. సోంపాళ్యం క్రాస్ నుంచి కాలువపల్లె వరకు ఎర్రకుంట, సోమయాజుల కుంట పై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రోడ్డు బాగా దెబ్బతింది. బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే ప్రమాదం తప్పని పరిస్థితి ఏర్పడింది. దెబ్బతిన్న రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్తు అంతరాయం

కమలాపురం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

మండలంలోని 220/132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు మెయింటే నెన్స్ కారణంగా నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కమలాపురం విద్యుత్తుశాఖ సబ్ ఇంజినీర్ సాగర్ తెలిపారు. కావునా శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు ఉండదని ప్రజలను గమనించాలని ఆయన కోరారు.

మా బిడ్డకు ప్రాణ భిక్ష పెట్టండి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

మా కొడుకు నాగరాజు డిప్లమో చదువుతున్నాడు. ఇప్పుడు మా బిడ్డకు రెండు కిడ్నీలు మార్చాలని వైద్యులు చెబుతున్నారు. ఆర్థిక స్తోమత లేక నానా బాధలు పడుతున్నామని రంగనాయకులు, ఉమాదేవీలు వేడుకుంటున్నారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప జిల్లా పులివెందులకు చెందిన రంగనాయకులు, ఉమాదేవీల కుమారుడైన నాగరాజుకు రెండు కిడ్నీలు చెడిపోయాయని ప్రస్తుతం రెండు కిడ్నీలకు వైద్యం కోసం అప్పు చేసి రూ.10లక్షల వరకు ఖర్చు చేశామని వాపోయారు. కూలి పనులు చేసుకునే తమకు తమ బిడ్డ వైద్య ఖర్చులకు దాతలు సహాయం చేయాలని వేడుకుంటున్నారు. దాతలు 7349077821, 9880089644 నంబర్లను సంప్రదించాలని కోరుతున్నారు.

గ్రూప్-1,2 నోటిఫికేషన్లు విడుదల చేయాలి : ఏఐవైఎఫ్

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

ఏపీపీఎస్సీ ద్వారా ఆగస్టు నెలలో 110 గ్రూప్-1 పోస్టులు, 182 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వం ఇంత వరకు విడుదల చేయక పోవడం దారుణమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగా సురేష్, జిల్లా అధ్యక్షులు బి.దస్తగిరి అన్నారు. శుక్రవారం కడప నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేవంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగులు డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి ఉన్నత ఉద్యోగాల కోసం కోచింగ్‌లు తీసుకుంటూ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని వెంటనే గ్రూప్-1, 2 నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవైఎఫ్ నగర కార్యదర్శి చైతన్య కుమార్, జితేందర్ పాల్గొన్నారు.

పేదవాడి గుండె చప్పుడు తెదేపా

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

పేద వాడి గుండె చప్పుడు తెదేపా అని, రాష్ట్ర సంపద అయిన సహజ వనరులు, పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ రంగానికి మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేశారని అయితే సీఎం జగన్ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ప్రజలను నమ్మించి ఓట్లు వేసుకొని తడిగుడ్డతో గొంతుకోసే పరిపాలన చేస్తున్నారని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తీవ్రంగా విమర్శించారు. కడపలోని దస్తగిరి కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డిపై వస్తున్న ప్రజా వ్యతిరేకత మోసపూరిత పాలన పట్ల తెదేపా ప్రచారం చేస్తుంటే పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో తెదేపా నగర ఉపాధ్యక్షుడు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ సుబ్బయ్య, నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాదెళ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి విజయానికి తొలిమెట్టు

– డా.ఎన్.కవితా ప్రసన్న

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

నేటి కాలంలో చిన్న చిన్న కారణాలతో వయసుతో సంబంధం లేకుండా చదువుకున్న వారు కూడా ఆత్మహత్య లకు పాల్పడడం రోజు చూస్తున్నామని, ఓటమి విజ యానికి తొలిమెట్టు అని డా.ఎన్.కవితా ప్రసన్న అన్నారు. కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలు, ప్రేమ వైఫల్యం, మానసిక ఒత్తిడి తదితర వాటితో ఆత్మహత్యలకు పాల్పడుతుంటారని అలాంటి వారికి ధైర్యం ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం కేటాయించి వారితో మాట్లాడాలన్నారు. ఆత్మహత్యలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆమె సూచించారు.

ట్రూఅప్ ఛార్జీలతో ప్రజలను దోచుకుంటారా..

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

ఎరను వేసి గండిని లాగినట్లు సంక్షేమ పథకా లను చూపి పేద ప్రజలను నిలువునా దోచుకుం టున్నారని రాయల సీమ మహిళా సంఘం జిల్లా కార్య దర్శి తస్లీం అన్నారు. ట్రూప్ ఛార్జీల భారం ప్రజలపై మోపవద్దని అల్మాస్‌పేట వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల పేరుతో ఇస్తూ.. ప్రజలపై పెనుభారం వేస్తూ తిరిగి అంతకు అంత వసూలు చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా విద్యుత్తు ట్రూ అప్ ఛార్జీలు ఉపసంహ రించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చాన్‌బేగం పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి భూమి పూజ

పెండ్లిమర్రి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం చీమలపెంట ఎస్సీ కాలనీలో నూతనంగా రామాలయ నిర్మాణం చేపట్టేందుకు శుక్రవారం ఉద యం 11 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి వేద పండితుల మంత్రోచ్చారణతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవ స్థానం ఆధ్వర్యంలో రామమందిర నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం చేపట్ట డం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాచనూరు చంద్రారెడ్డి, జడ్పీ వైస్‌ఛైర్మన్ బాలయ్య, గొందిపల్లె రమణారెడ్డి, గౌరీశంకర్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవాలయకమిటీ ఓబులేసు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో వాటర్ ట్యాంక్ శుభ్రం

పెండ్లిమర్రి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను శుక్రవారం పంచాయతీ కార్య దర్శి సుధాకర్ మలినం లేని మంచి నీటి ని అందించాలనే ఉద్దేశంతో గ్రీన్ అంబాసిడర్‌ల ద్వారా వాటర్ ట్యాంకర్‌ను శుభ్రం చేయించి మంచి నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా తాగునీటిలో ఎటువంటి మలినాలు లేకుం డా

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు

– సమగ్రశిక్ష పథక జిల్లా అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి

పులివెందుల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని సమగ్రశిక్ష పథక జిల్లా అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి జిల్లాలోనే టాపర్‌గా నిలిచిన కె.వెంకటలతీష్‌కు రూ.5వేలు, జి.సుఖితకు రూ.4వేలు, కె.గ్రీష్మకు రూ.3వేలు చొప్పున నగదును సమగ్రశిక్ష పథక జిల్లా అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు మంచి ఉన్నతస్థాయికి చేరాలన్నా, తల్లిదండ్రులకు పేదరికం దూరం కావాలన్నా, గౌరవ ప్రతిష్ఠతలు పెంపొందించాలన్నా విద్యఒక్కటే మార్గమన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని మొదటి ముగ్గురు ఉత్తీర్ణత సాధించే విద్యార్థులకు రూ.15వేలు నగదు బహుమానం ప్రకటించారు. అనంతరం జిల్లా క్రీడా అధికారి ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, మానసికంగా, శారీరకంగా దృఢమైన సంకల్పం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా సామాగ్రిని, శిక్షకులను ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షల్లో మంచి నైపుణ్యం సాధించిన విద్యార్థులకు నగదు, సర్టిఫికెట్లు అందించి అభినందించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సెక్రెటరీ కేశవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కమలనాథశర్మ, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పులివెందుల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

పులివెందుల మోడల్‌టౌన్‌లో భాగంగా పట్టణ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హఫీజుల్లా, కమీషనరు నరసింహారెడ్డితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముద్దనూరు రోడ్డులోని ఆర్సీఎం చర్చి వద్ద జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను తనిఖీ చేసి కాంట్రాక్టర్లకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం గాంధీసర్కిల్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న మోడల్ స్కూల్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ డీఈ గుర్రప్పయాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

టి.బి జబ్బు రోగిని గుర్తించి నివారణకు చర్యలు చేపట్టాలి

రాజుపాళెం, సెప్టంబర్08, ప్రభాతవార్త.

గ్రామాలలో టి.బి. జబ్బు నివారణకు చర్యలు తీసుకోవటంతో పాటు రోగులను గుర్తించి,ఆరోగ్య సిబ్బంది వైద్యం అందించాలని ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మంజుల అన్నారు.ప్రాదమిక ఆరోగ్యకేంద్రంలో గురవారం టి.బి జబ్బు నివారణ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో డాక్టర్లు మంజుల,నిఖిలలు మాట్లాడుతూ టి.బి జబ్బుకు కారకం అయిన బాక్టిరియా గురించి వివరించారు.వ్యాధి లక్షణాలు గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి జబ్బు నిర్ధారణ అయితే వైద్యసిబ్బంది వైద్యం అదించి కట్టడి చేయాలన్నారు. ప్రొద్దుటూరు టి.బి కేంద్రం అధికారి హుశేన్ మాట్లాడుతూ వ్యాధి రెండు రకాలుగా ఉంటుందని ఒకటి ఊపిరితిత్తులకు సోకటం,రెండవది ఇతర అవయాలకు సోకటం లక్షణాలను బట్టి వైద్యం అందించి నివారణ చేయవచ్చు అన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులకు టి.బి పరీక్షలు చేయించాలని ఆరోగ్యసిబ్బందికి సూచించారు.ఈ కారక్రమంలో పార్వతమ్మ,రవిశంకర్‌రెడ్డి,రవిశంకర్ రాజు, విమల,లక్ష్మీనారాయణ,టి.బి కేంద్రం సిబంది,ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

విద్య ఆగ్రహ దీక్ష గోడపత్రాలను ఆవిష్కరించిన టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి టౌన్, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

రాయచోటి నియోకవర్గం తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా విద్య విగ్రహ దీక్ష గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న నా అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న విద్యా ఆగ్రహ దీక్ష విద్యార్థి యువతకు భవిష్యత్ కావాలంటే జగన్ దిగిపోవాలని అన్నారు. జివో నెం.77ను రద్దు చేయాలన్నారు. 84, 85, 117, 128 వంటి జీవన తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యర్థులకు 30 మేనేజ్‌మెంట్ కోట రద్దు చేయాలనా న్నారు. నూరు పర్సెంట్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలన్నారో, అర్హులైన ప్రతని విద్యార్థికి విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి వంటివి పూర్తిస్థాయిలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంటరీ అధ్యక్షులు పి. శివకుమార్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సాయిప్రతాప్, దేవేంద్ర, నవీన్, పవన్‌కుమార్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గర్భవతి డాక్టర్‌తో సంప్రదించాలి

పుల్లంపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

ప్రతి గర్భవతి డాక్టర్‌ను సంప్రదించి 4 సార్లు పరీక్షించుకోవాలని డాక్టర్ సానె శేఖర్ అన్నారు. శుక్రవారం ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని గర్భవతులతో మాట్లాడుతూ అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు సకాలంలో చేయించుకొని గర్భవతులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఎఎన్‌ఎం గర్భిణి స్త్రీని సంప్రదించి నాణ్యమైన గర్భవతి సంరక్షణ సేవలను అందించాలన్నారు. సురక్షిత సుఖ ప్రసవం గురించి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆ గర్భవతి చరిత్ర ద్వారా ప్రమాదకర గర్భవతులను గుర్తించి వారిపై ప్రత్యేకశ్రద్ధ కనబరచాలన్నారు. పోషకార లోపంతో రక్తహీనత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రసవ సమయంలో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని అలాగే లబ్దిదారులకు ప్రభుత్వం అందించే జెఎస్ఐ, వైఎస్ఆర్ ఆసరా తదితర పథకాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్ఎన్ మారమ్మ, సూపర్‌వైజర్‌లు మహేష్, శివగౌరి, కుమారిలతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 40 మంది గర్భవతులు ఆప ల్గొనగా వారికి క్లీనింగ్ పరీక్షలు జరిపి అవసరమైనవారికి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్‌తో పాటు డాక్టర్ మనోజ్‌చంద్ర, సిహెచ్ఒ తదితరులు పాల్గొన్నారు. ప్రతినెల 9వ తేదిన నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈనెల కూడ నిర్వహించినట్లు డాక్టర్ శేఖర్ పేర్కొన్నారు.

ఘనంగా ముగిసిన శ్రీరంగడి నూలుపూజోత్సవాలు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలోని పురాణ ఆలయంలో కొలువైన శ్రీరంగనాథస్వామి నూలుపూజోత్సవాలు శుక్రవారం అత్యంత ఘనంగా ముగిశాయి. గత తొమ్మిదిరోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగాయి. చివరిరోజు ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణరాజేష్‌శర్మ, భూపాల్‌శర్మ, ఫణిశర్మ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం హంసవాహనంపై స్వామివారు కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజు కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.కార్యక్రమాలలో ఆలయ ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈవో రమణ, సీనియర్ జర్నలిస్టు అల్లం రంగనాయకులు రాయల్, శివకేశవ, కార్యవర్గ సభ్యులు మాధవాచారి, బీజేపీ లక్ష్మయ్య, బొట్టుబాలయ్య, రవిబుక్ స్టాల్ యజమాని రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవంలో సుగవాసి

గాలివీడు, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శుక్రవారం పూసలపేటలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమంలో, మాజీ టిటిడి పాలక మండలి తెలుగుదేశం నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. అనంతరం చెక్కావాండ్ల పల్లెలో వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్‌బాబుకు దప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కెడెం లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్, శ్రీనివాసరాజు, మాజీ ఎంపిటిసి జయరాములు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు సూరి, చక్కా బాబు, సిద్దయ్య పలువురు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న మండిపల్లి రాముడు

రాయచోటి, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పాత రాయచోటిలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో వారి పిలుపుమేరకు పాల్గొనడానికి వెళ్లిన రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి పాత రాయచోటిలో మహిళలు మంగళహారతలు పట్టారు. పూలదండలు, బాణ సంచాలలతో ఘన స్వాగతం పలికి ఎద్దుల బండిలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. తర్వాత ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాత రాయచోటి పర్యటిస్తూ ప్రతి ఒక్కరిని పేరుపేరునా అప్యాయంగా పలకరిస్తూ మాజీ కౌన్సిలర్ పుణ్యవతి మట్టి గొపి ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమణ యాదవ్, టిడిపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

లియాపి జోనల్ లీడర్ చవ్వా వెంకటరామా రెడ్డి

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :

ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని 9వ రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న లియాపి 1964 జోనల్ లీడర్ చవ్వా వెంకటరామా రెడ్డి మరియు ఏజెంట్లు సుబ్బారెడ్డి, శ్రీను, తిరుపతిరెడ్డి, సుబ్బా రావు, సుబ్రమణ్యం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో లియాపి జోనల్ లీడర్ చవ్వా వెంకటరామా రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో అతి పెద్ద భీమా దిగ్గజ సంస్థ ఎల్ఐసి పాలసీదారులకు మెరుగైన సేవలం దించాలని పాలసీదారులు చెల్లించే ప్రీమియంపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టీని రద్దు చేయాలని కోరారు. పాలసీదారులకు ఇచ్చే బోనస్ రేట్లు పెంచాలని, ఎల్ఐసి పాలసీలపై తీసుకున్న రుణాల వడ్డీ రేట్లను తగ్గించాలన్నారు. ఎల్ఐసీ అభివృద్ధికి నిరంతరం పాటుపడే ఏజెంట్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. పాలసీదారులకు ఇచ్చే బాండ్లను పోస్టల్ ప్రింటెడ్ కాకుండా పాత పద్ధతిలోనే ఎల్ఐసి కార్యాలయంలో ఇచ్చేలా మార్పులు చేయాలన్నారు. ప్రతి ఏజెంటుకు గ్రూప్ ఇన్సురెన్స్ మెడికల్ పెంచాలని, టర్మ్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెర్నపాడులో సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి కాబట్టి దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, జ్వరాలు వచ్చినట్లైతే వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయి కాబట్టి దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వాడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లైతే పులివెందుల ఏరియా హాస్పిటల్‌లో రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధరణ అయిన తరువాత మందులు వాడాలని తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజరు శారదమ్మ, ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, రమణమ్మ, నరసింహమూర్తి, ఆశ కార్యకర్త లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు పంపిణీ

పులివెందుల రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు శుక్రవారం కమీషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్ చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు ఈఎస్ఐ, ఈఎస్ఐ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనరు మాట్లాడుతూ హెల్త్ కార్డు పారిశుద్ధ్య కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్యకరమైన ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు పొందవచ్చన్నారు. కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా హెల్త్‌కార్డులు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

– వ్యవసాయ సాంకేతిక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ పద్మలత

బద్వేలు రూరల్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :

జిల్లా వనరుల కేంద్రం ఊటుకూరు శాస్త్రవేత్తలచే రైతుల శిక్షణా కార్యక్రమం క్షేత్ర సందర్శన బద్వేలు వ్యవసాయ డివిజన్,గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం మండల పరిధిలోని అనంతరాజపురం ఆర్బీకే, తిరువెంగళాపురం ఆర్బీకే, పలు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ డిప్యూటీ డైరెక్టర్, కడప పద్మలత, వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు, శాస్త్రవేత్త రామలక్ష్మి దేవి, వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని, వారి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమంలో పలు సలహాలు, సూచనలు రైతులకు అందజేశారు. అనంతరం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ డిప్యూటీ డైరెక్టర్ పద్మలత మాట్లాడుతూ రైతులు పండించిన వరి పంట పై తెగుళ్ళు, పురుగు మందులు ఏ మోతాదులో వాడుకోవాలి, పెట్టుబడి ఖర్చు ఏ విధంగా తగ్గించుకోవాలి, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో రైతుల సమస్యలు, శాస్త్రవేత్తలు సమాధానాలు ముఖాముఖీ కార్యక్రమం కూడా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు సిద్దారెడ్డి, అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ రైతుల సమస్యలపై అవగాహన

రైల్వేకోడూరు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఆధునిక వ్యవసాయ పరపతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో తహశిల్దారు రామ్మోహన్, మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ వెంకటరెడ్డి, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, విపిఆర్ కండిక స్పెషల్ ఛైర్మన్ సుదర్శన్‌రాజులు పాల్గొన్నారు. అనంతరం వారు రైల్వేకోడూరు మండలంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌లు, పాడిపరిశ్రమ, ఉపాదిహామి పథకంలో గడ్డి క్షేతం తదితర వాటిపై రాయితీతో కూడిన వ్యవసాయ పరికరాల పనిముట్లు అందరికి అందుబాటులో ఉండేవిధంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసి రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఆదర్శ రైతులకు అందుబాటులో వ్యవసాయశాఖ అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధాకర్, వెంకటరెడ్డిపల్లె సర్పంచ్ హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రామక్రిష్ణ, ఉర్లగట్టుపోడు సర్పంచ్ గోపి, దార్ల చంద్రశేఖర్, పలువురు ఉద్యానశాఖ, సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

కోరం మినహా ప్రతినిధుల గైర్హాజరు అభివృద్ధిపై అధికారుల వివరణ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంజం

చిట్వేలి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త

మండల పరిషత్ అధ్యక్షుడు టంగుటూరు చంద్ర ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం, మండల అభివృద్ధి అధికారి మోహన్ శుక్రవారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా నీటిపారుదలశాఖ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలో ప్రారంభించిన 16 జగనన్న కాలనిలకు టెండర్లు పిలిచామని, ఎవరూ ముందుకు రాలేదన్నారు. డబ్బులు కొరత కారణంగా 2020లో కొన్ని పంచాయతిలకు గాను బిల్లులు అందకపోవడం వాస్తవమేనని ర్పంచ్ రామాంజులనాయుడు అడిగిన ప్రశ్నకు సంబంధిత అధికారి సమాధానం ఇచ్చారు. చిట్వేలి ప్రాంతీయ పశువైద్యశాల డాక్టర్ భువనేశ్వరి మాట్లాడుతూ ప్రతివారం మండల పరిధిలోని ఒక్కో గ్రామంలో పశువిజ్ఞాన సభలను నిర్వహిస్తున్నామన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ఈ యేడాది వర్షపాతం పూర్తిస్థాయిలో నమోదు అయ్యిందని, ఈ-క్రాప్ నమోదును వేగవంతం చేశామని, 70 వేల ఎకరాల అంచనాకు గాను 4330 ఎకరాలకు ఈ-క్రాప్ నమోదు పూర్తయ్యిందన్నారు. ఉద్యానవనశాఖ అధికారి ఆసియా మాట్లాడుతూ సాధారణ పంటలు కాక పంటమార్పిడి ధ్యేయంగా వినూత్న పంటలకు సబ్సిడీ అవకాశం ఉన్నదని, 544 హెక్టార్లకు గాను 472 మంది డ్రిప్ కోసం నమోదు చేసుకోగా 23 మందికి డ్రిప్ పరికరాలు అందించామని, పంటను నిల్వచేసే ప్యాక్ ఇంటి నిర్మాణానికి 4 లక్షలకు 2 లక్షల సబ్సిడీ ఉన్నదని మండలంలో 4 యూనిట్‌లు ఇచ్చామని తెలిపారు. రెవెన్యూశాఖ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ నూతన రేషన్‌కార్డుల జారి కేంద్ర భ్రుత్వ ఉచిత బియ్యం పంపిణీ, జగనన్న కాలని, పంట నమోదు, ఓటరు కార్డు ఆధార్‌కు అనుసంధానం పలు విషయాలపై మాట్లాడారు. మండల సమాఖ్య ఎపిఎం చంద్రకళ మాట్లాడుతూ సంపూర్ణ గృహహక్కు పథకం, జగనన్న తోడు, వైఎస్ఆర్ బీమా, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ అభయహస్తం, పలు కార్యక్రమాలపై జరిగిన అభివృద్ధి గురించి వివరణ ఇచ్చారు. విద్యాశాఖ, నీటిపారుదల, అటవీశాఖ సంబంధిత అధికారులు గైర్హాజరు కాగా మిగిలిన శాఖాధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, వివిధశాఖల అధికారులు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే

రాయచోటి, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

రైతుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన విధానాలు అవలంభించక దొ ందు దొందేనని ఎపి రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు రంగారెడ్డి ఆరో పించారు. రాయచోటి పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల విద్యుత్ మోటర్లకు మీటర్లు బిగించే విధానం చూస్తే రైతులకు ఉరితాడు బిగించినట్లు అవుతుందని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంట నే రైతులకు అవసరమైన సంస్కరణ తీసుకురావాలని సబ్సిడీ ఎరువులు సబ్సిడీ విత్తనాలు మంజూరు చేయాలన్నారు. 2021-22 సంవత్సరం పంటల బీమా అనర్హులకు అందరికీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ క్రాప్ ద్వారా వ్యవసాయ అధికారులు పొరపాటు జరగకుండా అర్హులందరికీ న్యాయం జరగాలని కోరారు. సమావేశంలో రాయచోటి మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రామ రాజు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఎన్వీ

గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని భుజించాలి

చిన్నమండెం, సెప్టెంబర్ 9ప్రభాతవార్త:

గర్భవతులు, బాలింతలు సరైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని భుజించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కొండయ్య పేర్కొన్నారు. ఆయన శుక్రవారం చిన్నమండెం పిహెచ్‌సిలో జరిగని ప్రధాన మంత్రి సురక్షిత మాతృత అభియాన్ ప్రోగ్రాంకు వచ్చారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు, ప్రతినెల 9వ తేదీలోపు పిహెచ్‌సి, సిహెచ్‌సి నందు రక్త పరీక్షలు, స్కానింగ్‌లు చేస్తారన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దోమ తెరను వాడాలన్నారు. ఫ్రైడే డ్రైడేగా పాటించాలన్నారు. కోవిడ్ భూస్టర్ డోస్‌ను 100 శాతం ప్రజలకు వేయాలన్నారు. ప్రతి ఆశ, ఏఎన్ఎంలు గర్భవతుల పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో 100 శాతం మ్యాపింగ్ చేయాలని డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, విష్ణు వర్ధన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నీట్‌లో మెరిసిన ఆణిముత్యాలు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :

గత 2 రోజుల క్రితం వెలువడిన నీట్ ఫలితాలలో బద్వేలు పట్టణంలోని ఆంజనేయ నగర్‌కు చెందిన వెరైటీ షా మార్ట్ కీ॥శే॥ సోమిశెట్టి రమేష్, సతీమణి భారతి ల కుమార్తె సోమిశెట్టి ఇందూజ 625/700 మార్కులతో ఆలిండియా 10924 సాధించగా, అలాగే 10వ వార్డు ఆంజనేయ నగర్‌కు చెందిన సింగన నాగసుబ్బారెడ్డి, సతీమణి లక్ష్మీదేవి ల కుమారుడు సింగన వర్ధన్ కుమార్ రెడ్డి 622 మార్కులతో ఆలిండియా 11784 ర్యాంకు, మున్సిపాలిటీ పరిధిలోని శివా నగర్‌కు చెందిన చల్లా భాస్కర్, సతీమణి లక్ష్మీల కుమార్తె జ్యోత్స్న 601 మార్కులు సాధించారు. మెడిసిన్ విభాగంలో అత్యుత్తమ మార్కులు సాధించిన పలువురు విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులు స్వీట్ తినిపించి విద్యార్థులను అభినందించారు. నీట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పట్టణంలోని